# అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి

- బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామంలో సీసీరోడ్లు
- మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- మఠంపల్లి మండలంలో విస్తృత ప్రచారం



మఠంపల్లి : బక్కమంతులగూడెంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి, నవంబర్ 18 : నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాతను గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. శనివారం ఆయన మండలంలోని వర్దాపురం, చౌటపల్లి, మంచ్యాతండా, తుమ్మల తండా, లాలితండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికీ నూతన రోడ్లు వేయడంతో పాటు ప్రతి బజార్‌కు సీసీరోడ్లు వేసినట్లు తెలిపారు. త్వరలో హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి ఆలయం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డును నాలుగు లైన్లు చేస్తామన్నారు. 24గంటల కరెంట్, రైతుబంధు, బీమా, కేసీఆర్ కిట్ ఇవ్వడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగేండ్లలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఎక్కడో ఢిల్లీ, హైదరాబాద్‌లో ఉండేవారు కావాలో నిత్యం ప్రజల మధ్య ఉండే వారు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ఆ నాయకులకే అర్థం కావడం లేదన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓటమి పాలై రాజకీయాల నుంచి సన్యాసం తీసుకోవడం ఖాయమన్నారు. ప్రజలందరూ ఏకమై అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, బీఆర్ఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, కోలాహలం కృష్ణంరాజు, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, హఫీజ్‌ఖాన్, పీఏసీఎస్ డైరెక్టర్ పద్మ, నవీన్‌నాయక్, బాలాజీనాయక్, రవీందర్‌నాయక్, భరత్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె మట్టయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు యల్లావుల నాగయ్య, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వచ్చేది లేదు... ఇచ్చేది లేదు..

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎలాంటి లాభం లేదని, ఎందుకంటే ఆ పార్టీ వచ్చేది లేదు.. ఇచ్చేది లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ ఎన్నిక ఇన్‌చార్జి రమణనాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా సైదిరెడ్డి గెలవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

– రమణానాయక్



బిల్యానాయక్‌తండా ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

నేరేడుచర్ల, నవంబర్ 18 : పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేగాని లింగయ్య ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు సమక్షంలో పలువురు గ్రామస్తులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తుకుల గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ గుడుగుంట్ల సైదులుగౌడ్, ఆర్ఎంపీ కొండ గంగయ్య, కొండ శోభన్‌బాబు, ధూపాటి కిష్టయ్య, బురిగొర్ల రాములు ఉన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, టౌన్ పార్టీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశెట్ల రమేశ్‌బాబు, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు లచ్చిరెడ్డి, పంగ శ్రీను, నీటి సంఘం చైర్మన్ యామిని వీరయ్య, ఆకుల జగతయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి నాగయ్య, ఎంపీటీసీ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల అధికారికి న్యాయవాది ఫిర్యాదు



ఫిర్యాదుపత్ర అందిస్తున్న న్యాయవాది నాగార్జున

హుజూర్‌నగర్, నవంబర్ 18 : కాంగ్రెస్ హుజూర్‌నగర్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన న్యాయవాది కమతం నాగార్జున ఎన్నికల అధికారి జగదీశ్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో పలువురు అభ్యర్థుల తరపున తాను లీగల్ అడ్వైజర్ గా పని చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఉత్తమ్ దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ తిరస్కరించాలని అభ్యర్థుల తరుపున దాఖలు చేసిన పిటిషన్‌లో తాను న్యాయవాదిగా వ్యవహరించినట్లు తెలిపారు. ఇతర అభ్యర్థుల తరపున న్యాయ సలహాదారుడిగా పని చేయడాన్ని జీర్ణించుకోలేని ఉత్తమ్ తనపై బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చాక చంపుతానని ఫోన్‌లో బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందున వెంటనే విచారణ జరిపి ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి

- నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 18 : మండలంలోని వేపలసింగారం, మర్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డలో, లక్కవరం, గోపాలపురంలో శనివారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమారంజాన్ , అన్నెం శిరీష, ఎంపీటీసీ రాజారావు, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డ నర్సింహారావు, నగేశ్ రాథోడ్, అలీ, నాగ లింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్ భాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకవీడు, నవంబర్ 18 : బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని, మరింత అభివృద్ధికి మరోసారి గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపురం, మీగడంపహాడ్ తండా గ్రామాల్లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, సర్పంచ్ తీగల లక్ష్మి, నాయకులు వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంతారెడ్డి పెరుమాళ్ల సతీశ్, మమత, బోయబోయిన భిక్షం, అచ్చమ్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో శనివారం ఆయన బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, నిరంతరం ప్రజల మధ్యనే ఉండే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాష, సాయి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిత్తలూరి సైదులు, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ్య, నాయకులు వల్లంశెట్ల రమేశ్‌బాబు, నటరాజ్, సుందరయ్య, గోవింద్, వినయకరావు, మల్లయ్య, నర్సింహ, కుంకు శ్రీను, మహేశ్, సైదులు, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్, కరిముల్లా, నగేశ్, వెంకన్న పాల్గొన్నారు.

గరిడేపల్లి : ప్రజా సమస్యలను తీర్చే నాయకుడినే ఎన్నుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంతో పాటు పొనుగోడు, గారకుంట తండా, కల్మల్‌చెర్వు, గడ్డిపల్లి గ్రామాల్లో శనివారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నాయకుడికే ఇక్కడి సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉంటుందన్నారు. కావున ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, ఏఎంసీ డైరెక్టర్ పెండెం వీరయ్యగౌడ్, ఉప సర్పంచ్ సైదాబీ రాజ్‌మహ్మద్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రదాని సైదులు, గోపాల్, నాగేశ్, పొనుగోడులో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ, గ్రామ అధ్యక్షుడు చామకూరి అంజి, ఉప సర్పంచ్ గండ్ర సైదిరెడ్డి, సుందరి బస్వయ్య, అనంతు చంద్రయ్య, అనంతు కరుణాకర్, బిల్లా సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ గెలుపు కోరుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత పట్టణంలోని 209, 212 బూత్‌లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుపై ఓటు వేసి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి , అమర్, తండు సాయిరాం, హరికృష్ణ , దొంతిరెడ్డి పద్మ, దొడ్డ నర్సింహారావు , నగేశ్‌రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చయ్య, గోవిందరావు, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.



నేరేడుచర్ల : ఎల్లాపురం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేరేడుచర్ల : 4వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు